తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్

శనివారం

17 జనవరి 2026

పేజీలు : 08



## పంప్‌హౌజ్‌ను ప్రారంభించిన సీఎం

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో నూతనంగా నిర్మించిన చనాక కోరట హత్తి ఘాట్ వద్ద నిర్మించిన పంప్ హౌస్ ను సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి పంప్ హౌస్ ను ప్రారంభించారు. సీఎం పర్యటన సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆద్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చుట్టు పక్కల ప్రత్యేక బలగాలతో నిఘా పెట్టారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆద్వర్యంలో అదికారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. చనాక కొరట బ్యారేజీ నిర్మాణం కు సంబంధించి అన్ని వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ బ్యారేజి నిర్మాణం ద్వారా మొత్తం 51వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని అధికారులు సీఎం కు వివరించారు. సీఎం వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపి నగేష్, ఎంఎల్ఏ లు పాయల్ శంకర్, అనిల్ జాదవ్ లు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ అభివృద్ధికి పెద్దపీట

- **బాసరలో విశ్వ విద్యాలయ ఏర్పాటుకు చర్యలు**
- **సదర్మాట్ బ్యారేజికి పి.నర్సారెడ్డి పేరు పెడతాం**
- **రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

నిర్మల్ బ్యూరో, జనవరి 16 **(జనంసాక్షి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శుక్రవారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా నూతన రేషన్ కార్డులు అందివ్వడంతోపాటు, ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి ఎన్నో రకాల పథకాలతో రాష్ట్ర ముందుకు వెళుతుందని పేర్కొన్నార. వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూమిని హైదరాబాద్ నడి బొడ్డున మహిళా సంఘాలకు కేటాయించి,



వారి ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జిల్లా ప్రజల కోరిక మేరకు బాసరలో యూనివర్సిటీను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తామని వెల్లడించారు. ఇండ్లు లేని పేదలకు నిలువ నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని వివరించారు. అదిలాబాద్ జిల్లాలో పదివేల ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక వాడను నెలకొల్పుతామని చెప్పారు. దీని ద్వారా జిల్లా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాతో సమానంగా నిర్మల్ జిల్లాకు నిధులు కేటాయించి జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చనక కొరాట, సదర్మాట్ బ్యారేజీల ద్వారా వీడు భూములు సస్య శ్యామలమవుతాయని తెలిపారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా సంఘాలకు రుణాల చెక్కులను ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు కలిసి అందించారు. నిర్మల్ ఉత్సవాల గోడ ప్రతులను ఆవిష్కరించారు.

### రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తాం: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

రాష్ట్రంలోని రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని అన్నారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి సాగునీరు అందిస్తామని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రాజెక్టులన్నింటిని ఆధునికరిస్తామని వివరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మిగిలి ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను మిగతా 5లో..

# ఎల్లవ్వ జాతరలో పులకించిన భక్తజనం

- **భక్తులతో కిక్కిరిసిన ఆలయం**
- **పూనకాలతో దద్దరిల్లిన ఆలయం**
- **బోనమెత్తుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి**



పాలకుర్తి, జనవరి 16(జనంసాక్షి) శివసత్తుల కొలాహాలం డిల్లెం కల్లెం డోలు చప్పుళ్ల మధ్య మహిళలు బోనమెత్తుకొని అలేటి ఎల్లవ్వ తల్లి దర్శనానికి చేరుకొని, పిల్లా పాపలను చల్లంగా చూసి పాడి పంటలు సమృద్ధిగా పండేలా దీవించు తల్లి అంటూ, శరణు శరణు నమస్కరంతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు ఎల్లవ్వ తల్లి ఆలయానికి చేరుకున్నారు. శివసత్తుల పూణకాలు బోనాలతో మహిళలు గుడి చుట్టూ ప్రదక్షిణ చేశారు. మండలం నుంచే కాకుండా జనగామ, మహబూబాబాద్, సూర్యాపేట, వరంగల్ జిల్లాల పరిసర గ్రామాల నుంచి భక్తులు బస్సులు, వివిధ వాహనాల్లో పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎల్లవ్వ తల్లిని దర్శించుకున్నారు. మండలంలోని బమ్మెర, తొర్రూరు, అయ్యంగారిపల్లి, ఈరవెన్ను గ్రామాలనుంచి ఎద్దుల బండ్లతో వచ్చి గుడి చుట్టు ప్రదక్షిణ చేశారు. ఆలయం ఎదుట పట్నాలు వేసి మొక్కులు చెల్లించారు. సంతానం లేని వివాహితలు తాడిచెట్టు వద్ద ఒరం పట్టారు.

### బోనాలతో ఎల్లవ్వ జాతరకు

మండలంలోని బమ్మెర శివారు ఆలేటి ఎల్లవ్వ జాతరకు చుట్టూ గ్రామాల నుంచి వేలాది మంది మహిళా భక్తులు బోనాలతో తరలివెళ్లారు. శివసత్తులు, పూనకాలతో అలేటి ఎల్లవ్వ ఆలయం వరకు వెళ్లగా, కాలినడకన మహిళలు బోనం మెత్తుకొని తరలి వెళ్లారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు,



ఆటోలు, మోటార్ సైకిళ్లపై వేలాది మంది తరలివచ్చి మొక్కులు చెల్లించారు. ఈ ప్రాంత ప్రజలు వందల సంవత్సరాల నుండి అలేటి ఎల్లవ్వను కొలుస్తున్నారు. ఇక్కడ అలేటి ఎల్లవ్వ పేరుతో ఎల్లయ్య, ఎల్లమ్మల పేర్లు నామకరణం చేసుకున్న వారు కూడా అనేక మంది ఉన్నారు. ఆందుకోసమే ప్రజలు ఆరాధ్యదైవంగా భావించి ఎల్లవ తల్లిని దర్శించుకునేందుకు తరలివచ్చారు.

### బోనమెత్తుకున్న మాజీ మంత్రి దయాకర్ రావు

మాజీ మంత్రి ఎర్రబెల్లి జాతరను సందర్శించి ఎల్లవ్వ ఆలయంలో బోనమెత్తుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతన పుట్టిన ఊరు బమ్మెరలో టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే నిధులు మంజూరి చేసిందని అన్నారు. నియోజవర్గంలోని పలు ఆలయాలను పునరుద్ధరించి అభివృద్ధి పనులు చేపటినట్లు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఎల్లవ్వ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలేటి ఎల్లవ్వ తల్లి ఆలయం వరకు పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్ రోడ్డు మిగతా 5లో..

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

- **ముగ్గులతో మురిసిన ముంగిళ్లు..**
- **పిండి వంటల ఘుమ ఘుమలు..**
- **అలరించిన పతంగుల ఎగిరవేతలు..**



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, **(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సంబురాలు అంబరాన్నంటాయి. పండగ శోభతో ముంగిళు కళకళలాడాయి. పండుగ పర్వదినాన ఊరూరా, వాడవాడలా సందడి నెలకొంది. ఏడాదంతా సుఖశాంతులతో ఉండాలని, నవ ధాన్యాలు, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ, కొత్త కాలానికి స్వాగతం పలుకుతూ, చిన్నా పెద్దా తేడా లేకుండా సంబురాల్లో మునిగి తేలారు. జిల్లాకేంద్రంతో పాటు ఆయా మండలాల్లో గురువారం సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. మహిళలు వేకువ జామున లేచి ఇళ్లముందు రంగురంగుల ముగ్గులు వేసి, అవుపేడతో గొబ్బెమ్మలు, నవ ధాన్యాలు, రేగుపళ్ళు, పూలు పెట్టి పూజలు నిర్వహించారు. పిల్లలకు బోగిపళు పోసి ఆశీర్వదించారు. ఆలయాల్లో చిన్న, పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఇంటింటా పిండి వంటలు చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పల్లెల్లో జరిగిన సందడితో పండుగ వాతావరణం నెలకొంది.

### మురిసిన ముంగిళ్లు..

పండుగ వేళ పోటాపోటీగా మహిళలు వేసిన ముగ్గులతో ముంగిళ్లు మురిశాయి. రంగురంగుల



ముగ్గులు వేయడంతో పాటు, హ్యాపి పొంగల్, సంక్రాతి శుభాకాంక్షలు అంటూ విషెష్ తెలుపుతూ ముగ్గులు వేశారు. పట్టణాల్లో, పల్లెల్లో ఉదయాన్నే ముంగిళ్లు రంగురంగులతో దర్శన మివ్వడం పండుగ శోభను సంతరించుకుంది. పండుగను పురస్కరించుకుని పలు చోట్ల ముగ్గుల పోటీలు, క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. భూపాలపల్లిలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

### పతంగుల ఎగిరవేతలు..

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పలు చోట్ల పంతగులు ఎగురవేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా సమీపంలోని మిగతా 5లో..

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, జనవరి 16 ( జనంసాక్షి):** మృతురాలి కుటుంబాన్ని ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన కేశపాక యాకూబ్ భార్య కేశపాక మల్లికాంబ గత కొన్ని సంవత్స రాలుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందింది. ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చాపల మధు, కూస వెంకటరెడ్డి, ఉప్పుల దేవేందర్, వార్డు సభ్యులు పెళ్లి అయిలయ్య, అరిగెల రాజేష్, కాంగ్రెస్ నాయ కులు పెంతల రాజు, పెళ్లి రాజేందర్, కరుణాకర్, అంజిరెడ్డి, గూడ ప్రవీణ్, నిళిగొండ సూరయ్య, లక్ష్మణ్, గూడ రమణారెడ్డి, ఆరూరి యాదగిరి, కేశపాక మల్లయ్య, కొమ్ముల బాబు, కేశపాక శ్రీను, ఆరూరి ఏలియా, కేశపాక రవి, కేశపాక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన యువకుడిని

### అభినందించిన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట, జనవరి 16 (జనంసాక్షి):** మండలంలోని అక్కల్ చెడ గ్రామాని కి చెందిన యువకుడు భూక్య ప్రకాష్ కటక్ లో జరిగిన జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా యువకుడిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కె ట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, నాయకులు లక్ష్మణ్ నాయక్, బాధవత్ వీరు నాయక్, భూక్య శ్రీనివాస్, యువకుడి తల్లి దండ్రులు స్వరూప రవి, భూక్య రాజేందర్, దినాకర్, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, జనవరి 16 (జనంసాక్షి) :** బీటీ రోడ్డు పనులను చెరువు కొమ్ము తండా గ్రామ సర్పంచ్ భూక్య మహబూబ్ సింగ్ రాథోడ్, బోడ మాణిక్యం తండా గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ లు శు క్రవారం ప్రారంభించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో చెరువు కొమ్ము తండా నుండి 16 చింతల గ్రామం నక్కల గుట్ట తండా వరకు ఐటిడిఏ ద్వారా మంజూరి అయిన బీటీ రోడ్డు సుమారు 96 లక్షల రూపాయలతో 12 వందల మీటర్ల బీటీ రోడ్డు పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని గత ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సునీత వీరన్న నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్, రవీందర్, వార్డు సభ్యులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సల్లంగా సూడు... శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి...!

- స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- లింగగిరి జాతరకు పోటెత్తిన భక్తజనం



**చెన్నారావుపేట, జనవరి 15 (జనంసాక్షి):** ప్రతి ఏడాది సంక్రాంతి పండు గను పురస్కరించుకొని మండలంలోని లింగగిరి గ్రామంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతరకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. గురు వారం సంక్రాంతి, శుక్రవారం కనుమ రోజున శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కి ఆలయ కమిటీ బాధ్యులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గుడి ప్రధాన అర్చకులు శ్రీమన్ రామాచార్యులు, వేద పండితులు భరత్ వాజ్ ల వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. తదనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు గుట్ట పైకి చేరుకొని తమ కోరిన కోర్కెలు తీర్చాలని పిల్ల జెల్లాను సల్లంగా చూడాలని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గుడి ముందు ఉన్న ధ్వజ స్తంభం వద్ద స్వామి వారి గద్దె వద్ద ముడుపులు కట్టి మొక్కులు సమర్పించారు. మండలంలోని 30 గ్రామాల ప్రజలే కాకుండా నెక్కొండ, ఖానాపురం, దుగ్గొండి, నల్లబెల్లి, పర్వతగిరి, సంగెం, కేసముద్రం, నర్సంపేట తదితర మండలాల నుండి ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నర్సంపేట ఏసీపి రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, నెక్కొండ ఎస్సై మహేందర్ లు పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్, మాజీ ఎంపిటిసి పరకాల లక్ష్మీ రాజన్న, మాజీ సర్పంచులు మాదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేష్, చీకటి వెంకటేశ్వర్లు, బూరుగు సూరయ్య, మాదారపు శ్రీనివాస్, మంద సోమయ్య, వార్డు సభ్యులు మల్లం సాగర్, పులి కవిత రమేష్, మాదారపు నరసింహులు, ఈసంపల్లి మమత, కర్నాల అఖిల్, కడగండ్ల ఎల్లమ్మ, కాయితోజు హైమా శ్రీనివాస్, పెరుమాండ్ల సునీత, అనుముల అశోక్, తాడెం ప్రభాకర్, ఈసంపల్లి బిక్షపతి, రాకం వేణు, వన్నాల మోహన్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి మొక్కులు చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, జనవరి 16 (జనంసాక్షి):** మండలంలోని లింగగిరి గ్రామం లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతరలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం సంక్రాంతి పర్వదినం రోజున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల తో కలిసి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులు నర్సంపేట నియోజకవర్గ ప్రజలం దరికీ ఎల్లవేళలా సుభిక్షంగా ఉండాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య, చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్ చింతకింది వంశీ, అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్, మాజీ ఎంపిటిసి పరకాల లక్ష్మీ రాజన్న, భూక్య శ్రీనివాస్, బూరుగు సూరయ్య, కడారి సాయిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



**పరకాల, జనవరి 16 (జనంసాక్షి):** బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాల నియో జకవర్గ కేంద్రంలో బిఎస్పీ నాయకులు భారీ ర్యాలీ నిర్వ హించి బస్ స్టాండ్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ఇన్చార్జి కర్రె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ దేశం మొత్తం బహుజనులైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనా రిటీలకు రాజ్యాధికార రుచి చూపించిన ఘనత మాయావతిదిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కాకి శరత్ చంద్ర, జిల్లా నాయకులు పసుల వినయ్ అంబేద్కర్, మేకల విష్ణు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పసుల బిక్షపతి, పట్టణ అధ్యక్షురాలు మడికొండ రవళి, పార్టీ వార్డు మెంబర్లు శనిగర పు రాహుల్, రజినీకాంత్, గూడెల్లి శంకర్, బొట్ల భాస్కర్, క్రాంతి కుమార్, మనోజ్ కుమార్, హరీష్, సతీష్, అనిల్, మహేష్, రంజిత్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతి పంపిణి

### ఎల్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్



**మల్హర్,జనవరి16(జనంసాక్షి):** మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెం ట్‌లో గెలిచినా జట్లకు బహుమ తులు అంద జేసిన ఎల్ల పల్లి గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్. విన్నర్ జంగిడిపల్లి ఫైటర్ జట్టుకు రూ. 3016.రన్నర్ డేంజర్ డెవిల్స్ జట్టుకు రూ.1500లు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తాడిచర్లలో వైభవంగా లక్ష్మి దేవర బోనాలు

### జిల్లా ఉపాధ్యక్షులు ముద్ర వేణి సురేష్

**మల్హర్, జనవరి 16 (జనంసాక్షి):** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం ఐన లక్ష్మి దేవర బోనాల మహోత్సవం ఘనంగా వేడుకలు చేశారు.లక్ష్మి దేవరకు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దన్నపునేని అశోక్ రావు ఐదు వేలు రూపాయలు అమ్మవారికి సమర్పించారు.తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి,ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ అమ్మవారి ని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అమ్మవారి మహోత్సవానికి చుట్టూ ప్రక్కల గ్రామా ల భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చు కొన్నారు.ఈ కార్య క్రమంలో ముదిరాజ్ కులపెద్దలు,ఆకుల రాజేశం, బోనగిరి రాజయ్య, ఆకుల నర్సింగం, గంగుల శ్రీనివాస్, ముదిరాజ్ జిల్లా ఉపాధ్య క్షులు ముద్రవేణి సురేష్,కుల సభ్యులు కుంట భూమయ్య, ఊదరి రమేష్, బొంతల శంకర్, బోనగిరి ఓదెలు, కారుపాకాల ఓదెలు, ముద్ర వేణి క్రిష్ట య్య, ఊదరి ఓదెలు, యువత అధ్యక్షులు ఆకుల సంతోష్,ఊదరి రాజ మల్లు, చొప్పరి రాజేందర్, ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.



# సంబరంగా సంక్రాంతి వేడుకలు



**నడికూడ, జనవరి 16 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. రాయపర్తి గ్రామంలో న్యూ యువసేన యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రోజున మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో పిల్లలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానంగా గ్రామీణ జీవన విధానం, రైతుల ప్రాముఖ్యత, దేశభక్తి, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సందేశాత్మక ముగ్గులను మహిళలు వేశారు. ముఖ్య అతిథిగా రాయపర్తి గ్రామానికి చెందిన ఆర్ఐ మార్త కృష్ణస్వామి ముగ్గుల పోటీలను ప్రారంభించారు.అనంతరం మార్త తిరుమలేష్, పరమేష్, మేదరి రాజశేఖర్, మార్తనందం, చిరంజీవి ల ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి మార్త నదియ, ద్వితీయ పానుగంటి అఖిల, తృతీయ గంపల పల్లి రచన, కాల్వ మానస, మేదరి ప్రసన్నలక్ష్మి లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ స్వామి మాట్లాడుతూ సంక్రాంతి రోజున మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన న్యూ యువసేన యూత్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ముగ్గులు ప్రాచీన జీవన విధానానికి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆచారాలను కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.అనంతరం చిన్నారుల ఆటపాటలతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ



**కాళేశ్వరం , జనవరి 17 , (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు స్మారకార్థం మకర సంక్రాంతి పండగను పురస్కరించుకొని మహిళల కోసం ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమం 100 గదుల ఆవరణంలో నిర్వహించబడగా కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రెవిల్లి మమత నాగరాజు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ ముగ్గుల పోటీల నిర్వహణను గ్రామ మహిళలు కవిత, స్రవంతి, సుప్రజ, సజ్జు, మానస, విజయ సమన్వయంతో నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం 200 మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని 60 రంగురంగుల ముగ్గులు వేశారు. పోటీల్లో మొదటి బహుమతి దూది వర్షిత, రెండవ బహుమతి మౌనిక, మూడవ బహుమతి రవళి లకు లభించాయి. పోటీల్లో పాల్గొన్న అందరు మహిళలకు నిర్వాహకులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాటారం డి.ఎస్.పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, కాళేశ్వరం ఆలయ ఈఓ మహేష్, వార్డు మెంబర్లు ఇమ్రాన్, రాజశేఖర్, మాజీ ఆలయ ధర్మకర్త గందేసిరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, జనవరి 16 (జనంసాక్షి):** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను శుక్రవారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గద్దెల వద్ద మొక్కులను చెల్లించుకున్నారు. వన దేవతల ఆశీస్సులతో నియోజ కవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు



**నడికూడ, జనవరి 16 (జనంసాక్షి):** నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో ఏడో వార్డు మెంబర్ బుస్స తిరుపతి సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. న్యాయ నిర్ణీతగా కంఠాత్మకూరు సర్పంచ్ కొంగంటి తిరుపతి వ్యవహరించారు.కుల పెద్ద మనుషులు యూత్,పెద్ద సంఖ్యలో వచ్చి ముగ్గులు వేసిన వారికి మద్దతుగా నిలిచి పండుగ సందడి చేశారు.ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు,అవార్డు,వాటర్ బాటిల్స్ అందించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించిన వార్డ్ మెంబరు బుస్స తిరుపతిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మామిండ్ల రమేష్,జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట, జనవరి 16 (జనంసాక్షి):** మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతరలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం సంక్రాంతి పర్వదినం రోజున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డితో కలిసి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని మొక్కులు సమర్పించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆయన కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డిలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, తొగరు చెన్నారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, రూపిక శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

### కండువాలు కప్పి ఆహ్వానించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట, జనవరి 16 (జనంసాక్షి):** బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని గొల్లపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ధరావత్ రవీందర్, గణేష్, బాలు, భూక్య భాషా, బానోతు సింహాద్రిల తో పాటు మరికొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, గుగులోతు బాలు, పాల్గొన్నారు.

# గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రశంసా పత్రాలు అందజేసిన విద్యుత్ అధికారులు



**స్టేషన్ ఘన్ పూర్, జనవరి 16 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామం లో విద్యుత్ అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ మల్లం రవీందర్ చేతుల మీదుగా గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రశంసాపత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన ఆరు గ్యారెంటీ లలో భాగంగా గృహజ్యోతి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు200 యూనిట్ల ఉచిత కరెంటును అందించడం జరుగుతుందని, గృహజ్యోతి, వ్యవ సాయ విద్యుత్ వినియోగ దారులకు నూతనసం వత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదే శానుసారం కృష్ణాజిగూడెం లో ప్రశంసా పత్రాలు అందించడం జరిగిందిని విద్యుత్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మల్లం రవీందర్, ఉపసర్పంచ్ గద్ద కోమల కుమార్, ఎన్పి డిసిఎల్ ఆపరేషన్ ఏఈ సురేష్, లైన్ ఇన్స్పెక్టర్ రామ్మూర్తి,అసిస్టెంట్ లైన్మెన్ డ్యాగల సాంబరాజు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ,మండల శాఖ నాయ కులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాళేశ్వర ఆలయ హుండీ ఆదాయం 34 లక్షలు



**కాళేశ్వరం , జనవరి 17 , (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం యొక్క హుండీలను శుక్రవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ ఆధ్వర్యంలో విప్పి డబ్బులు లెక్కిం చారు. హుండీల పర్యవేక్షణాధికారిగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ యం. అనిల్ కుమార్ పాల్గొన్నారు .3 నెలలకు గాను 34,42,598/-రూపాయల ఆదాయం వచ్చినది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ , పర్యవేక్షణాధికారి యం.అనిల్ కుమార్ , స్థానిక యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చక స్వాములు, సిబ్బంది, , శ్రీ వల్లి సేవ ట్రస్ట్ కరీంనగర్, శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు, నరసింహ సేవా సమితి హైదరాబాద్ సభ్యులు, శ్రీ రాజ రాజేశ్వర సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**చెన్నారావుపేట, జనవరి 16 (జనంసాక్షి):** మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ఖాదర్ పేట గ్రామ మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి పరామర్శించారు. గ్రామానికి చెందిన కేశపాక యాకూబ్ భార్య కేశపాక మల్లికాంబ అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం ఆమె మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట అమీనాబాద్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, గ్రామ అధ్యక్షులు చింత మహేందర్, కూస రవికుమార్, వార్డు సభ్యులు అరిగెల మల్లయ్య, వద్దే శంకర్, మాజీ ఉపసర్పంచ్ కొనకటి రాజు, సీనియర్ నాయకులు పెంతల బుచ్చిరెడ్డి, పెల్లి రాజశేఖర్, కొనకటి సాయిరెడ్డి, కూస మధు, సింగిరెడ్డి ప్రతాప్, కద్దూరి విజేందర్, సింగిరెడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రతలు ప్రతి ఒక్కరు పాటించాలి




**పెద్దవంగర జనవరి 16(జనంసాక్షి):** రహదారి భద్రతలు ప్రతి ఒక్కరు పాటించాలి తహసీల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీఓ వేణుమాధవ్, ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ అన్నారు, శుక్రవారం మండలంలో ఆల్ గవర్నమెంట్ డిపార్ట్మెంట్స్ అనగా పోలీసు,రెవెన్యూ, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఉద్యోగులందరూ మండల ప్రజలకు హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు ఉద్యోగులందరూ హెల్మెట్ ధరించి మండలం నుండి ఉప్పరగూడెం, అవతపురం,రాజమాంసింగ్ తండా,గంటలకుంట,పోచంపల్లి మీదుగా మండల వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజలకు హెల్మెట్ పై హెల్మెట్ వాడకం పై అవగాహన మరియు అంతేకాకుండా మద్యం సేవించి ఈ వాహనాలు నడపకూడదు, అతివేగంగా వాహనాలు నడపకూడదు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిబ్బంది, గ్రామాల సెక్రటరీ లు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శభరిమల యాత్ర పూర్తి చేసుకున్న స్వాములు

మేనం ఆగయ్య స్వామి



**మల్హర్, జనవరి 16(జనంసాక్షి):** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన అయ్యప్ప దీక్ష వేసుకున్న మాలదారులు 41 రోజులు దీక్ష బూని అత్యంత నియమ నిష్టలతోకఠిన నియమాలు అనుసరించి గురుస్వాములచే ఇరుముడి కట్టుకుని ఈనెల 9 న శభరిమలకు బయలుదేరి కఠినమైన వన యాత్ర పూర్తి చేసి ఇరుముడి సమర్పణ అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో మకర జ్యోతి దర్శనం చేసుకొన్న స్వాములు యాత్ర ముగించుకుని శుక్రవారం శబరిమల యాత్ర నుండి క్షేమంగా ఇంటికి చేరినట్లు తాడిచెర్ల అయ్యప్ప మాలదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమనేని సంపత్ రావు గురు స్వామి, మల్కా భాస్కర్ రావు గురు స్వామి, తిర్రి అశోక్ గురు స్వామి, మందపెల్లి శ్రీధర్ గురు స్వామి, లింగరావు, ఇందారపు రవి, మేనం ఆగయ్య, మల్క కార్తీక్, రావుల ఆంజనేయులు, సుంకరి సాయి, శ్రావణ్, శ్రీకాంత్, గణేష్, ప్రసాద్, లక్ష్మయ్య తదితర స్వాములు ఉన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

### కండువాలు కప్పి ఆహ్వానించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట, జనవరి 16 (జనంసాక్షి):** బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని గొల్లపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ధరావత్ రవీందర్, గణేష్, బాలు, భూక్య భాషా, బానోతు సింహాద్రిల తో పాటు మరికొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, గుగులోతు బాలు, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా నరసింహుడి వరపూజ మహోత్సవం

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు
### పట్టు వస్త్రాలను సమర్పించిన ఆలయ ఈఓ మహేష్



**మంగపేట జనవరి 16(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన స్వయంభువు క్షేత్రం మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి ఆలయం. శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహుడి, ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్ల కళ్యాణ నిశ్చయములో భాగంగా వరపూజ మహోత్సవాన్ని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు గురువారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వస్థ శ్రీ చాంద్రమాన విశ్వవసు నామ సంవత్సర పుష్య బహుళ ద్వాదశి నాడు గురువారం రాత్రి జేష్ఠ నక్షత్ర యుక్త కర్కాటక లగ్న దైవాంశ సుముహూర్తమున రాత్రి 7 గంటల నుండి 10.30 గంటల సమయం వరకు స్వామి వారికి వరపూజ మహోత్సవాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ఉప ప్రధానఅర్చకులు మురళీకృష్ణమాచార్యులు, ముఖ్య ఆలయ ముఖ్య అర్చకులు ఎస్.పి. మదన్ మోహనాచార్యులు, ఆలయ పారాయణదారుడు ఎస్.టి.జి.ఎ. కృష్ణమాచార్యులు, శ్రీరామాయణ వారి శిష్య బృందం వైభవంగా నిర్వహించారు. స్వామివారి వరపూజ కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామి వారి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను హేమాచల క్షేత్రం నుండి మల్లూరు గ్రామం వరకు పూల పల్లకిలో తీసుకురాగా గ్రామస్తులు స్వామివారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శివాలయం నుండి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి విశ్రాంత మండపంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వర పూజ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రేవెల్లి మహేష్, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ అర్చకులు కారంపూడి పవనా కుమారాచార్యులు ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ ముక్కామల వెంకటనారాయణ శర్మ అనిపెద్ది రాజీవ్ నాగశర్మ, ఆలయ సిబ్బంది సీతారాములు శేషు, అజయ్, నరేష్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## 18న ఖమ్మంలో సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు సభ

పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి




**హనుమకొండ ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి) :** జనవరి 18న సీపీఐ శతవార్షికోత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరుగనున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో హనుమకొండ వరంగల్ జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇతర నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ తప్ప మరెవరు న్యాయం చేయలేరని, భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) పుట్టి 100 సంవత్సరాల చరిత్రలో పేద ప్రజలకు అండగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పేదల సమస్యలు, ముఖ్యంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు, సాగు భూములు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నడుపుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దేశంలో వందేళ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతూ నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని, 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు, శ్రేణులు లక్షలాదిగా తరలివస్తున్న ఈ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కదలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ భాష్ మియా, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్ జ్యోతి,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్,వరంగల్ ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లేదేళ్ల శరత్,ఏఐటియు సి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటలో మరిపెడ మున్సిపాలిటీ

**మరిపెడ జనవరి 16 (జనంసాక్షి):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో 15 కోట్ల అభివృద్ధి పనులను శుక్రవారం శంకుస్థాపన చేసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మరిపెడ మండలం కేంద్రం లో ప్రతి వార్డులో కోటి 50 లక్షల రూపాయల వరకు సిసి రోడ్లు మరియు సైట్ డ్రైనేజీలను శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో మరిపెడ మున్సిపాలిటీకి 50 కోట్ల అభివృద్ధి పనులను తీసుకురావడం జరిగిందనీ 25 కోట్లతొ అమృత్ స్కీం కింద ఇంటింటికి మంచినీటి పథకం,10 కోట్లతో బీటీ రోడ్లు మున్సిపాలిటీ సుందరీకరణ, 15 కోట్లతో ప్రతి వార్డులో సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తాం మని మరిపెడ మున్సిపాలిటీకి మున్సిఫ్ కోర్ట్ శాంక్షన్ చేసామనీ మరిపెడ మున్సిపాలిటీకి అందిన పథకాలు మొదటి విడతలో 250 ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చం.మళ్లీ రెండో విడతలో ఈ సంవత్సరం కూడా ఇంకో ఈ 250 ఇల్లు ఇస్తాం అని 1856 ఇళ్లకు గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు ఇస్తున్నాం అని 500కు పైగా కొత్త రేషన్ కార్డులు అందించామనీ మహిళలు ఉచిత బస్సు పథకం సద్వినియోగం చేసుకుంటున్నారనీ రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 260 రకాల వ్యాధులకు ఉచిత చికిత్స అందిస్తున్నామని మరిపెడ మున్సిపాలిటీలో నేషనల్ హైవే పొడిగించి మనమత్తులు చేయించామనీ ఎన్నో రోజులనుండి ప్రజలు ఎదురు చూస్తూన్న మరిపెడ బస్టాండ్కు సిసి రోడ్డు వేయించామనీ ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి పనిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారనీ. రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో 15 వార్డులలో 15 వార్డులను కైవసం చేసుకుని మున్సిపాలిటీ అభివృద్ధి బాటలో నడిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి , జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి , శ్రీపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, మరిపెడ టౌన్ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు యాదవ్ ,మండల నాయకులు పాంగోత్ రామ్లాల్, గంధసిరి అంబరీష, గుండాగాని వేణు,వెంకన్న, రవి, రమేష్ నాయక్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బీబీజీ సంక్రాంతి సంబరాలు

- లక్కీడ్రాలో ఉచిత ప్లాట్ పంపిణీ
- కొత్త కొనుగోలుదారులకు భారీ ఆఫర్లు

**కరీంనగర్, జనవరి 16 (జనంసాక్షి) :** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) సంక్రాంతి పండుగ వేళ తమ వినియోగదారులకు అదిరిపోయే కానుకలను ప్రకటించింది. "ఫ్రీ రిజిస్ట్రేషన్ నుండి ఫ్రీ ప్లాట్ వరకు" పేరుతో నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం భారీ లక్కీ డ్రాను నిర్వహించి విజేతను ప్రకటించింది. బెవర్లీ హిల్స్ కాజా (కాజా), ఫార్చ్యూన్ ఎంపైర్ సిటీ (చలివేంద్రపాలెం), క్యాపిటల్ వెస్ట్ (కొండపావులూరు)లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మొదటి 100 మంది కస్టమర్ల నుంచి లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. ఈ డ్రాలో మాచర్లకు చెందిన శ్రీ వి. కిరణ్ అదృష్ట విజేతగా నిలిచారు. బీబీజీ సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా విజేతకు బెవర్లీ హిల్స్ కాజాలో 30 లక్షల విలువైన 133.33 చదరపు గజాల ప్లాట్‌ను ఉచితంగా అందజేశారు. మిగతా 99 ప్లాట్ యజమానులకు రూ. 10,000 గిఫ్ట్ కూపన్లు బహుమతిగా లభించడం ఆశ్చర్యకరమైన సంతృప్తినిచ్చింది.





**కొత్త ఆఫర్: ఉచిత రిజిస్ట్రేషన్, స్మార్ట్ టీవీ**

వినియోగదారుల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి, బీబీజీ మేనేజ్‌మెంట్ మరిన్ని పండుగ ఆఫర్లను ప్రకటించింది. కొత్తగా ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఉచిత రిజిస్ట్రేషన్: ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం లేకుండా సంస్థే భరిస్తుంది నిర్ణీత గడువులోగా ప్లాట్ బుక్ చేసుకున్న వారికి 55 అంగుళాల భారీ స్మార్ట్ ఎల్ఈడీ టీవీని ఉచితంగా అందజేయనున్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ... "పారదర్శకత, కస్టమర్ల సంతృప్తికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, సామాన్యులకు కూడా ప్లాట్ సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పించడమే బీబీజీ లక్ష్యమని" ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సహచరులు పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

విశాల ప్రదేశాలకు వెళ్లి పతంగులను ఎగురవేస్తూ సంబురాలు జరుపుకున్నారు. పోటాపోటీగా జరిగిన ఈ పోటీలతో పతంగుల దుకాణాలకు గిరాకి పెరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**చెన్నారావుపేట, జనవరి 16 ( జనం సాక్షి):** బాధిత కుటుంబానికి రూ. 23 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం జీడిగడ్డ తండా గ్రామ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుగులోతు బొంద్యాలు పంపిణీ చేశారు. ఇదే గ్రామానికి చెందిన భూక్య వశ్రాం గత కొద్దిరోజుల క్రితం ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూ. 23 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు కాక ఆ చెక్కును అతడి కుమారుడు భూక్య స్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య రాములు, భూక్య ప్రసాద్, గుగులోతు శ్రీను, లచ్చిరాం, రమేష్, హరియ, గుగులోతు వీరస్వామి, భూక్య శ్రీను, లావుడియా లింబ, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి టోల్గేట్ వద్ద కారు దగ్ధం



**కాటారం నవంబర్ 16 (జనం సాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి టోల్గేట్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా కారులో మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైంది. వరంగల్ కు చెందిన పలువురు మేడారం సమ్మక్క సారక్క దర్శనం అనంతరం కాళేశ్వరశీ లోని శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దర్శనానికి వెళుతున్న సమయంలో టోల్గేట్ వద్ద ఒక్కసారిగా కారు ఆగిపోయింది. కారు నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రాణాపాయం తప్పింది.

# ఎల్లవ్వ జాతరలో పులకించిన భక్తజనం

ఆర్ అండ్ బి రోడ్డు నుంచి దేవాలయం వరకు బీటీ రోడ్డుకు నిధులు మంజూరి చేయించి పనులు చేపట్టిన్లు తెలిపారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ జానకి రాంరెడ్డిల నేతృత్వంలో ఎలాంటి ఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. ఎల్లవ్వ తల్లిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట బీఅర్ఎస్ నాయకులు పల్లా సుందర్రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పసునూరి నవీన్, నల్ల నాగిరెడ్డి, పుస్కూరి శ్రీనివాసరావు మాచెర్ల ఎల్లయ్య, దార శంకరయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు రాపాక సత్యనా రాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల భాస్కర్, సర్పంచు జిట్ట బోయిన రమ్య, అయ్యంగారిపల్లి సర్పంచు సుధాకర్, జిట్టబోయిన ప్రశాంత్, బిర్రు సోమేశ్వర్, గోనె మహేందర్, ఎర్రబెల్లి రాఘవరావు. తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది




**చెన్నారావుపేట, జనవరి 16 ( జనంసాక్షి) :** కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని గొల్లపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ గౌరవ అధ్యక్షులు బొమ్మెర సతీష్, వార్డు సభ్యుడు ధారావత్ బాలు, సీనియర్ నాయకులు బట్ట మేకల సమ్మయ్య, బానోతు ఈర్య, ఎర్ర నాగుల స్వామి, యూత్ నాయకులు భూక్య విజయ్, బానోతు నరేష్, బట్టమేకల రవికుమార్, మహేందర్, సునీత, రాములు, సురేష్, భాష నాయక్, బానోత్ సింహాద్రి, గణేష్, వినోద్, బుజ్జమ్మ, తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు తక్కల్లపల్లి రవీందర్ రావు, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య, అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, కవి ములుక సాంబయ్య, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మంచోజు మనోజ్ కుమార్, మహమ్మద్ రఫీ, కందికొండ విజయ్, సాదు నర్సింగరావు, మూడు రమేష్, బాదావత్ మేగ్య నాయక్, గొల్లపల్లె మాజీ సర్పంచ్ బానోతు రమేష్, భూక్య కిషన్ నాయక్, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, లక్క కుమారస్వామి, ముదురుకోళ్ల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో టీజీవో ములుగు జిల్లా గోడ పత్రిక ఆవిష్కరణ



**ములుగు,జనవరి16(జనం సాక్షి):** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా గోడపత్రిక మరియు టేబుల్ కాలెండర్ ఆవిష్కరణను ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర టిఎస్ చే శ్రీ సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ఆవిష్కరించడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ టీజీవో అసోసియేషన్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ మేడారం జాతరను ప్రతి అధికారి బాధ్యతగా నిర్వహిస్తు భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా వారికి కేటాయించిన విధులను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజిఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.సంపత్ రావు(అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్),సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.రాజు,జాయింట్ సెక్రెటరీ రాజేశ్వరరావు, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు,కొమురయ్య,యశ్వంత్, ప్రకాష్ రెడ్డి, కరిష్మా,రఫిక్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ అభివృద్ధికి పెద్దపీట

పూర్తిచేస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదవారికి అందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు: జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పేదల ఉన్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇల్లు లేని పేద వారందరికీ సొంతింటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశంతో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించామని చెప్పారు. అంతకుముందు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రాజెక్టులన్నింటినీ ఆధునీకరించాలని కోరారు. నిర్మల్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని తెలిపారు. జెడ్పి భవన నిర్మాణం తో పాటు, రోడ్లు, వంతెనల నిర్మాణాలు మరమ్మత్తులు చేయాలని చెప్పారు. నిర్మల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన మేర నిధులు కేటాయించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దండే విటల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, పవార్ రామారావు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద తుండ్లలో క్రీడాకారులకు బహుమతుల పంపిణీ

**సర్పంచ్ నర్సింగ రావు**

మల్హర్,జనవరి16(జనంసాక్షి) : మండలం లోని పెద్దతూండ్లలో అడ్డూరి చిన్నయ్య స్మారక షటిల్ టోర్నమెంట్ ను పెద్దతుండ్ల గ్రామం లో వారి కుమారులు అడ్డూరి వెంకటేష్,అడ్డూరి శివ నిర్వహించడం జరిగింది.ఈ టోర్నీ లో మొదటి బహుమతి పొందిన పెద్దతుండ్ల గ్రామనికి చెందిన బోయిన దేవేందర్, బండ అన్వేష్, ద్వితీయ బహుమతి, తాడిచెర్ల టీం బొంతల రాజైల్, నరేష్ లకు పెద్దతుండ్ల గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం, ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, మాజీ ఎంపీపీ మలహర్ రావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.అనంతరం సర్పంచ్ సంక్రాతి పండుగ సందర్భంగా ఉట్టి గొట్టే కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపిపి మాలహల్ రావు మండల ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు బియ్యని రాజమౌళి, తాటికొండ కేశవ్ చారి, జక్కుల వెంకటస్వామి, కిషన్ నాయక్, బోయినీ రాజయ్య,కొలిపాక కోటేష్,జంబోజు రవి, నరేష్ గ్రామ యువకులు అజ్మీరా దేవేందర్, సతీష్, మందపల్లి అంజి, అన్వేష్,అనిల్, మలహర్ మండల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఎస్ పి ఎల్ - 4 స్టేట్ క్రికెట్ పోటీలు

**వరంగల్ ఈస్ట్, జనవరి 16 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత రెండు రోజులుగా ఎస్ పి ఎల్ (శంభునిపేట ప్రీమియర్ లీగ్)- 4 క్రికెట్ స్టేట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఫైనల్ పోటీలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 18 జట్లు పోటీలో తలపడగా జావీద్- 11 జట్టు విన్నర్గా, తోట - 11 జట్టు రన్నర్ నిలిచింది. విన్నర్లకు 20,000 విలువగల బహుమతి, రన్నర్లకు 10,000 ఇవ్వగల బహుమతులను అందజేశారు. ఈ మేరకు నిర్వాహకులు ఎండి అఫ్తాబ్ ,ఫెరోజ్, పి. సూరి



తెలిపారు. ఈ ఎస్ పి ఎల్ - 4 కు స్పాన్సర్లుగా ఎండి. యూసుఫ్ ( టబు), అఖిల్ ఉల్లా బేగ్, సింగారపు రాజు, ఏం ఏ జబ్బర్, అంజలి కిడ్నీ కేర్ (నరేష్), ఎండి అమీర్ బాబా, కాజా మొదలైన వారు వ్యవహరించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ క్రికెట్ పోటీలను ఎంతో బాధ్యతగా ఉత్సాహంగా నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన జట్లను అభినందించారు, అదేవిధంగా క్రికెట్ పోటీలో పాల్గొన్న జట్లను ఈ సందర్భంగా ప్రోత్సహించారు.



## 33వ నాను మహారాజ్ జాతర ఉత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

**సారంగాపూర్, జనవరి15(జనం సాక్షి) :** సారంగాపూర్ మండలం బంద్రేవ్ తండాలో నిర్వహించే ప్రసిద్ధ నాను మహారాజ్ జాతర ఉత్సవానికి నిర్మల్ బీజేపి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం హాజరై నాను మహారాజ్ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ను శాలువాతో సన్మానించి జాతర ప్రాముఖ్యతను తెలియజేశారు.జాతరలో నిర్వహిస్తున్న పోటీలను తిలకించారు.చుట్టూ తండా గిరిజనులు బారి సంఖ్యలో ఒక చోట కలుసుకోవడం చూడముచ్చటగా ఉందని కొనియాడారు. కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్,జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నరేష్, మండల సీనియర్ నాయకులు రాంశంకర్ రెడ్డి, ధావుజి నాయక్, నారాయణ, ప్రకాష్, ముత్యం రెడ్డి, శ్రావణ్, గంగారెడ్డి, ఎల్లయ్య, పోతన్న, భూపతి రెడ్డి, డి ఈ తుకారాం, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు విజయ్, తిరుమల చారి, వినోద్, అంబాజీ, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండించిన బీజేవైఎం జిల్లా శాఖ

- ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టు చేయడం సరికాదు..
- బీజేవైఎం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కట్ట గాని శ్రీకాంత్ గౌడ్....



హనుమకొండ ప్రతినిధి జనవరి 16 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న జర్నలిస్టుల అరెస్టులను హనుమకొండ జిల్లా బీజేవైఎం తీవ్రంగా ఖండిస్తున్నదని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కట్టగాని శ్రీకాంత్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల అరెస్టులుపత్రిక స్వేచ్ఛ మరియు ప్రజాస్వామ్య విలువలపై ప్రత్యక్ష దాడి. ఈ పండుగ సందర్భంగా అర్ధరాత్రి తలుపులు పగలగొట్టి బలవంతంగా జర్నలిస్టుల ఇళ్లలోకి చొరబడి తగిన చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా లేదా నోటీసులు జారీ చేయకుండా వారిని అరెస్టు చేయడం చాలా శోచనీయం మరియు నిరంకుశ మనస్తత్వానికి ప్రతిబింబిస్తుంది. జర్నలిస్టులు నేరస్తులు లేదా ఉగ్రవాదులు కాదు అయినప్పటికీ వారిపై అనవసరమైన కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి చర్యలు వారి కుటుంబాలపై తీవ్ర మానసిక గాయాన్ని కలిగిస్తాయి మరియు మీడియా సోదరులలో భయాన్ని సృష్టిస్తాయి. కట్టగాని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని చట్ట నియమాలను నిలబెట్టాలని మరియు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ప్రభుత్వాన్ని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ కోరారు



## కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో పుష్పయాగం

**భీమదేవరపల్లి:జనవరి 16 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య పుష్పయాగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, ఆలయ ఈవో కిషన్ రావు, స్థానిక ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ప్రజా ప్రతినిధులు,ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ప్రభుత్వ ఉద్యోగులు హెల్మెట్ ధరించాలి

- ఏసీపీ నర్సయ్య



**పాలకుర్తి, జనవరి 16(జనంసాక్షి) :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో ప్రభుత్వం చేపట్టిన ఆరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ డ్రైవింగ్ చేయకుండా, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రభుత్వం ఉద్యోగులు తప్పకుండా నిబంధనలు పాటిస్తూ ఇంటికి చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతీ, సీఐ జానకిరాంరెడ్డి, ఎస్సై పవన్ కుమార్, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రవీందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కూడా చైర్మన్ డిసిసి అధ్యక్షులు ఇనగాల



హనుమకొండ ప్రతినిధి జనవరి 16 (జనం సాక్షి) : హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామంలో గుట్టపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో వరంగల్ కూడా చైర్మన్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వాదం అందించారు. తదనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై యువకుడు ఆత్మహత్య

**సారంగాపూర్,జనవరి 15(జనం సాక్షి) :** మండల కేంద్రంలో షేక్ మహమ్మద్ రఫీ (26 తాగుడుకు బానిస అయ్యి జీవితం పై విరక్తి చెంది సాయంత్రము అందజ 6:30 గంటల సమయలో తాగిన మైకంలో తన ఇంటి నందు దూలానికి ఉరివేసుకొనీ మృతిచెందినట్లు తల్లి షేక్ బిస్మిల్లా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలియజేసారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థికి డ్రెస్ కోడ్ ఆర్థిక సాయం



**మహదేవపూర్ జనవరి 16( జనం సాక్షి) :** రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థినికి డ్రెస్ కోడ్ శుక్రవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జెడ్ .పి .హెచ్ ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని హర్షియా పెద్దపల్లి జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి కోకో పోటీల్లో తమ ప్రతిభ కనబరిచి.ఈనెల 18న మహబూబ్ నగర్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందున విద్యార్థిని అర్షియా కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్. మైనార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వార్డు మెంబర్ పోటు శైలజ వంశీకృష్ణ చేతుల మీదుగా డ్రెస్ కోడ్ షూస్ ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడి పూర్ణిమ విద్యార్థిని తల్లిదండ్రులు ఉన్నారు.

## గోర్ సిక్వాడ్ గోర్ సేన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సన్మానం



**నర్సంపేట జనవరి 16 ( జనం సాక్షి) :** నర్సంపేట మండలంలోని:ఏనుగుల్ తండ గ్రామ సర్పంచ్ బోడ మౌనిక అవినాష్, చెన్నరావుపేట మండలం సూర్య పేట్ తండ గ్రామ సర్పంచ్ దారావత్ ఈరి-ఈర్య మరియు నెక్కొండ మండలం రామన్న కుంట తండ సర్పంచ్ గుగులోత్ రేణుక.వీరన్న దంపతులను గోర్ సిక్వాడ్ గోర్ సేన సంఘ సభ్యులు ఘనంగా శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్ తీసుకుంటున్న చర్యలను వారు ప్రశంసించారు. కార్యక్రమంలో గోర్ సిక్వాడి గోర్ గావణ్య బోడా కిషన్ నాయక్, గోర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ధారావత్ కిషన్ నాయక్, గోర్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బోడ బాబు నాయక్, గోర్ సేన డివిజన్ అధ్యక్షులు భూక్యా మత్రు రాథోడ్, మీడియా వింగ్ జిల్లా అధ్యక్షులు భూక్యా వెంకన్న నాయక్ పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

**పెంచికల్ పేట్ జనవరి, 16,(జనంసాక్షి) :** పెంచికల్ పేట్ మండలంలోని బొంబాయి గూడా, ఎర్రగుంట, గ్రామ సమీపంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారం రావడంతో, స్థానిక ఎస్. ఐ. అనిల్ కుమార్, కోడిపందేలు ఆడుతున్న 4,గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని, వారివాద్దనుండి, నాలుగు కోడిపుంజులు, 2050రూపాయలను స్వాధీనం చేసుకొని వారిపై. కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవడం హర్షణీయం

**నిర్మల్ రూరల్ జనవరి16(జనం సాక్షి) :** మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలవడం హర్షనీయం అని బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం సంబరాలు నిర్వహించి స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం రామ్ నాథ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ పరిపాలన పట్ల ప్రజలు ఆకర్షతులై ఇటువంటి తీర్పు ఇస్తున్నారని రాంనాథ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో గుండంపల్లి సర్పంచ్ తక్కల రమణ రెడ్డి,నాయకులు ముత్యం రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్,పట్టణ నాయకులు భూపతి రెడ్డి, పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు